# సంగ్రహణాత్మక మదింపు – III (2014 -15)
## తరగతి : 5 –తెలుగు

విద్యార్థి పేరు : ........................................ సమయం: 2 .30 గంటలు

క్రమ సంఖ్య : ........................................ మార్కులు: 50

| విద్యా ప్రమాణాలు | వినడం మరియు మాట్లాడడం | చదవడం | రాయడం | సృజనాత్మకత | భాషాంశాలు | | మొత్త ం |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | పదజాలం | వ్యాకరణాంశాలు | |
| ప్రశ్నల సంఖ్య | | **10** | **8** | **2** | **5** | **5** | **30** |
| కేటాయించిన మార్కులు | 5 | 5 మౌఖిక 10 మా. | 15 మా.. | 5 మౌఖికం | 5 | 5 | 50 మార్కులు |
| పొందిన మార్కు లు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

## మౌఖిక పరీక్ష – నిర్వహణ – సూచనలు

- మౌఖిక పరీక్షకు 10 మార్కులు కేటాయించబడతాయి.
- వినడం, ఆలోచించి మాట్లాడడం, ప్రశంస సామర్థ్యాలను మౌఖిక పరీక్ష ద్వారా అంచనా వేయాలి. అలాగే ధరాళంగా చదవడం వ్యక్తపరచడాన్ని కూడా మౌఖికంగా అంచనా వేయాలి. దీనికి కూడా 5 మార్కులు కేటాయించాలి. మౌఖిక పరీక్షను రాత పరీక్షకు కొద్ది రోజుల ముందుగానే నిర్వహించుకొని పిల్లల ప్రగతిని నమోదు చేసుకోవాలి.
- రాత పరీక్ష – 40 మార్కులు

1. ధారాళంగా చదవడం – అర్థం చేసుకోవడం:

అ) కింది పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి 5 మార్కులు

పుస్తకాలు లేని గది ఆత్మలేని శరీరం వంటిది అని అన్నాడొక మహనీయుడు. శరీర పోషణకు తిండి ఎంత అవసమో బుద్ధిని వికశింప జేయడానికి పుస్తకాలు చదవడం అంత అవసరం. పుస్తకాలు చదవడం వల్ల మంచి చెడులు తెలుస్తాయి. తెలివితేటలు పెరుగుతాయి. చదువుకున్న వాళ్ళు అధిక సంఖ్యలో ఉన్న దేశాలే అభివృద్ధి సాధిస్తున్నాయి. పుస్తకం దగ్గరుంటే మంచి స్నేహితుడు దగ్గరున్నట్లే. ఇలాంటి పుస్తకాలకు నిలయాలైన గ్రంథాలయాలను అభినవ దేవాలయాలని వర్ణిస్తారు.

ఆ) ‘‘సీతాకోక చిలుకలు’’ గేయం ఆధారంగా ఎవరి నుండి ఏమేవి తెచ్చుకున్నాయో రాయండి?

| ఎవరి నుండి | ఏమి తెచ్చుకుంది |
|---|---|
| 1 | |
| 2 | |
| 3 | |
| 4 | |
| 5 | |

2. రాయడం (స్వీయ రచన) : 5 మార్కులు

అ) కింది వ్యాసరూప ప్రశ్నలలో ఏదైన ఒక దానికి 5 లేక 6 వాక్యాలలో సమాధానం రాయండి.

1. విద్యుత్ పొదుపుగా వాడాలని మనకు తెలుగు కదా! మరి విద్యుత్‌ను పొదుపు చేయడానికి మీరేం చేస్తారో రాయండి?

(లేదా)

2. నేటి విద్యార్థులు అనుకున్నది సాధించాలంటే వాళ్ళకు ఎటువంటి లక్షణాలు ఉండాలి?

ఆ) కింది ప్రశ్నలలో ఏవైనా 5 పశ్నలకు 1లేదా 2 వాక్యాలలో సమాధానాలు రాయండి 10 మార్కులు

1. స్వతంత్ర భారత పతాకానికి మనమెలా మొక్కాలి?

2. మొక్కలు బాగా ఎదగాలంటే ఏమి చేయాలి?

3. నాయనమ్మ డప్పు ఎందుకు కొనలేక పోయింది?

4. మన జాతీయ జెండాను ఎప్పుడెప్పుడు ఎగరవేస్తాము?

5. జ్యోత్స్న కాళ్ళతో ఏమేమి పనులు చేసేది?

6. మంచి వారి సాంగత్యం వలన ప్రయోజనాలేవి?

3. సృజనాత్మక వ్యక్తీకరణ :

అ) కింది వానిలో ఏదేని ఒక ప్రశ్నకు సమాధానం రాయండి 5 మార్కులు

1. గోపికి షావుకారుకు మధ్య జరిగిన సంఘటనను సంభాషణ రూపంలో రాయండి (లేదా)

2. “ కాలుష్య భూతం” అర్థం వచ్చేలా ఒక చిత్రాన్ని గీసి రంగులు వేయండి. దాని గురించి 3 వాక్యాలు రాయండి

## 4. పదజాలం:

అ) కింది వాటికి తగిన సమాధానాలు రాయండి 5 మార్కులు

1. అనర్గలంగా మాట్లాడే వారిని ------------ అంటారు.

2. కింది వాక్యంలో గీత గీసిన పదం అర్థంతో వాక్యాన్ని మరలా రాయండి?

గుర్రాన్ని చెట్టుకు కట్టేసి వెళ్ళారు.

3.కింది పదాలను ఒకే వాక్యంలో ఉపయోగించి రాయండి.

రైతు, పంట, పండుగ

----------------------

4. సంబంధం ఉన్న పదం కింది గీత గీయండి

అడవులు : నలత, కలప, నడక

5.'ఆదా' పదానికి సమానార్థక పదం ---------

## 5. భాషాంశాలు.

అ) కింది వాటికి తగిన సమాధానాలు రాయండి 5 మార్కులు

1. కింది వాక్యంలో విభక్తులను గుర్తించి గీత గీయండి

మంచివారితో స్నేహం చేయడం వల్ల మన విలువ పెరుగుతుంది.

2. కింది క్రియా పదాల ఆధారంగా సంశ్లిష్ట వాక్యం రాయండి

తెచ్చి పరిచాడు

3.కింది వాక్యములో కర్మను గుర్తించి ◯ చుట్టండి.

లాల్ బహదూర్ శాస్త్రి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాడు

4. కింది వాక్యం ఏ కాలానికి చెందినదో బ్రాకెట్టులో రాయండి

రాము కవిత్వం రాస్తూ ఉన్నాడు ( )

5. కింది వాక్యాన్ని విడదీసి రెండు వాక్యాలుగా రాయండి

రజిని బడికి వచ్చి గోడ మీద వార్తలు రాసింది.